జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.కామ్‌లో
కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రికలో ప్రచురిస్తాం. మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

బుధవారం | 21-1-2026 | శ్రీకాకుళం | సంపుటి: 3 సంచిక: 568 పేజీలు: 4 వెల : రూ.7




# కరకట్ట.. ఖతం!

* వంశధార నదీతీర ప్రాంతాలను కాపాడే రక్షణ గోడనే కూల్చేశారు * బరితెగిస్తున్న ఇసుక మాఫియా * కళ్లు మూసుకున్న వంశధార, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు * అధికార పార్టీ నేతల అండదండలతోనే ఇసుకాసురుల అరాచక పర్వం * సీఎం పేషీకి ఫిర్యాదు చేయనున్న తీర ప్రాంత ప్రజలు



**కొత్తూరు, జనవరి 20 (వార్త):** వంశధార నదిపై 'ఇసుక' రాబందులు విరుచుకుపడుతున్నాయి. ఇసుక మాఫియా ఆకలికి నది పేగులు తెగిపోతున్నాయి. చట్టం తన చుట్టమని, అధికారం తన జేబులో ఉందని బరితెగించిన ఇసుక ముఠా.. వంశధార ఉనికిని, తీర ప్రాంత ప్రజల ప్రాణాలను పణంగా పెడుతోంది. కొత్తూరు మండలంలోని అంగూరు నుంచి పొంటూరు వరకు నదీతీర ప్రాంతంలో ఇసుక మాఫియా బరితెగిస్తోంది. నిబంధనల ప్రకారం నదిలో వాహనాలు దిగకూడదు, భారీ యంత్రాలు వాడకూడదు. కానీ ఇక్కడ సీన్ రివర్స్. అంగూరు ర్యాంపులో ఇసుకను తోడేయడమే లక్ష్యంగా.. ఏకంగా నదిలోంచే రహదారిని నిర్మించారు. ఈ రహదారి కోసం ఊరికి రక్షణ కవచంలా ఉన్న 'కరకట్ట'ను సైతం లేపేశారు. రేపు వరద వస్తే పొంటూరు గ్రామం జలసమాధి కావాల్సిందే. మా లాభాల కోసం ప్రజలు ఏమైపోతే మాకేంటి? అన్నదే ఈ ఇసుక మాఫియా నినాదంగా కనిపిస్తోంది. అయితే ఈ అరాచకాన్ని ప్రశ్నించిన సామాన్యుడికి అధికారుల నుంచి దిమ్మతిరిగే సమాధానం ఎదురవుతోంది. కనీసం గ్రామ పంచాయితీ తీర్మానం లేకపోయినా.. 'సర్వే నెంబర్ లేని ఒక అజ్ఞాత జీవో'ను చూపిస్తూ అధికారులు ఇసుక మాఫియాకు రెడ్ కార్పెట్ పరుస్తున్నారు. జేసీబీలతో నదిని తవ్వుతున్న మాఫియాదా.. లేక చూసీచూడనట్లు నటిస్తున్న ప్రస్తుత నాయకులదా.. కరకట్టను కాపాడాల్సిన నీటిపారుదల శాఖ అధికారులదా..? అన్న ప్రశ్న అందరిలోనూ మెదులుతోంది. ఈ ప్రాంతంలో 24 గంటలు జేసీబీలతో ఇసుకను తవ్వేస్తూ, వందల సంఖ్యలో లారీల్లో ఇతర ప్రాంతాలకు తరలిస్తూ వంశధారను పిండేస్తున్నారు. ఏకంగా కరకట్ట తొలగించడం అంటే మామూలు విషయం కాదు. గ్రామస్థులు ఇదేంటని అడిగితే దాడులు, ఏం ఊరులో ఉండాలని లేదా అని బెదిరింపులు.. దీంతో గ్రామస్థులు మౌనం దాలుస్తున్నారు. ఇక అధికారుల మౌనం చూస్తుంటే, ఈ అక్రమ దోపిడీలో వారు కూడా వాటాదారులుగా మారారా? అన్న అనుమానాలు బలపడుతున్నాయి. ప్రతిపక్ష పార్టీ నేతలు సైతం దీనిపై మౌనం వహిస్తుండడంపై నదీతీర ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వంశధార కరకట్ట తొలగింపు, ఇసుక తరలింపుపై కొందరు ముఖ్యమంత్రి పేషీ దృష్టికి తీసుకువెళ్లేందుకు సిద్ధపడుతున్నారు. వంశధాన సాక్షిగా జరుగుతున్న ఈ దోపిడీకి అడ్డుకట్ట పడకపోతే నదీతీర ప్రాంత ప్రజలకు ముప్పు తప్పదు.

# గోవధకు.. గోవులు

* వాహనంలో పెద్ద ఎత్తున ఆవుల తరలింపు * పురుషోత్తపురం గేటు వద్ద అడ్డుకున్న భజరంగ్ దళ్ కార్యకర్తలు * వాహనం నిలిపి పరారైన డ్రైవర్ * వాహనంలో ఊపిరాడక ఒక ఆవు మృత్యువాత * ఇచ్ఛాపురం రూరల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు * గోశాలకు 18 ఆవులు తరలింపు

**ఇచ్ఛాపురం, జనవరి 20 (వార్త):** ఒడిశా నుంచి ఆంధ్రా మీదుగా ఇతర ప్రాంతాలకు పశువుల తరలింపు యథేచ్ఛగా సాగుతోంది. మంగళవారం బొలెరో వాహనంలో 18 ఆవులను ఒడిశా నుంచి ఆంధ్రాలోకి తరలిస్తుండడాన్ని గమనించిన ఒడిశాలోని పితాతొలికి చెందిన భజరంగ్ దళ్ కార్యకర్తలు వెంబడించారు. కేదారిపురం పురుషోత్తపురం ఎల్‌సీ గేటు వద్ద ఆ వాహనాన్ని వారు అడ్డుకున్నారు. దీంతో డ్రైవర్ వాహనాన్ని రోడ్డు పక్కన ఆపేసి పారిపోయాడు. భజరంగ్‌దళ్ కార్యకర్తలు ఆ వాహనాన్ని స్వాధీనం చేసుకుని ఇచ్ఛాపురం రూరల్ పోలీసులకు సమాచారం అందజేశారు. వాహనంలో 18 ఆవులను కిక్కిరిసి ఉండడాన్ని చూసి భజరంగ్‌దల్ కార్యకర్తలతో పాటు పోలీసులు ఆవాక్కయ్యారు. ఆవులను వాహనం నుంచి కిందకు దించారు. వాటిలో ఒక ఆవుకు ఊపిరాడక మృతి చెందింది. కేసు నమోదు చేయాలని భజరంగ్‌దళ్ కార్యకర్తలు పోలీసులను కోరారు. పోలీసులు కాలయాపన చేయడంతో వారంతా ఆందోళనకు దిగారు. దీంతో చివరకు పోలీసులు కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్ కాపీని వారికి అందించడంతో వారంతా వెనుదిరిగారు. పశువులను బారువా గోశాలకు పోలీసులు తరలించారు.



# ఉపాధ్యాయుడిగా.. కలెక్టర్

* బలగ పాఠశాలలో విద్యార్థులకు గణితంలో మెళకువలు నేర్పిన కలెక్టర్ * వారితో కలిసి సహపంక్తి భోజనం * విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపిన కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



లోపల పేజీల్లో

# ఆదిత్యుని దర్శనం.. ఇక సులభతరం!

* సూర్య క్షేత్రంలో రథసప్తమి సందడి * ఏర్పాట్లు పూర్తి చేస్తున్న యంత్రాంగం * సామాన్య భక్తులకు పెద్దపీట



# చిన్న తిరుపతి గుడిలో చోరీ.. గుట్టురట్టు

* వారం వ్యవధిలో కేసును ఛేదించిన పోలీసులు * రూ.40లక్షల సొత్తు రికవరీ * పాతనేరస్థుల పనే * వివరాలు వెల్లడించిన ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి



**శ్రీకాకుళం క్రైం, జనవరి 20 (వార్త):** చిన్న తిరుపతిగా పేరొందిన కాశీబుగ్గలోని శ్రీవిజయ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 9న జరిగిన చోరీ గుట్టును పోలీసులు ఛేదించారు. ఈ చోరీకి పాల్పడిన ముఠా సభ్యులంతా పాతనేరస్థులేనని వెల్లడించారు. ఈ చోరీ జరిగిన తీరు, రికవరీ తదితర అంశాలపై జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి మంగళవారం మీడియాకు వివరాలను వెల్లడించారు. కాశీబుగ్గలోని శ్రీవిజయ వేంకటేశ్వర స్వామి ఆలయంలో దొంగతనానికి ఐదుగురు పాత నేరస్థులు పక్కా ప్రణాళిక రూపొందించారన్నారు. దీనికి గూగుల్ మ్యాప్ సహకారాన్ని తీసుకున్నారు. ఈ నెల 3న ఆలయ పరిసరాల్లో రెక్కీ నిర్వహించారు. 9న రాత్రి ఆలయంలోని కిటికీ మెస్‌ను తొలగించి లోపలికి ప్రవేశించారు. సీసీ కెమెరాలకు సంబంధించిన డీవీఆర్ బాక్సులను తొలగించారు. ఆ తర్వాత వేంకటేశ్వరస్వామి వారికి చెందిన బంగారు ఆభరణాలు, వెండి, హుండీ ఆదాయాన్ని దొంగిలించుకుపోయారు. ఆలయ నిర్వాహకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కాశీబుగ్గ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. క్లూస్ టీం, డాగ్‌స్వాడ్ ఈ ప్రాంతాన్ని జల్లెడ పట్టారు. గతంలో ఇటువంటి చోరీలు జరిగాయా, ఎవరు చేశారన్న దానిపై విచారణ చేపట్టారు. పాతనేరస్థుల ప్రమేయం ఉందా అని నిఘా పెట్టడంతో కేసు పరిష్కారమైంది. ఈ ఘటనకు పాల్పడిన ఐదుగురిని కాశీబుగ్గ పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి ఆరున్నర తులాల బంగారం ఆభరణాలు, సుమారు 15 కిలోల వెండి వస్తువులు, నగదు రూ.82వేలు రికవరీ చేశారు. పట్టుబడిన ఐదుగురు నిందితులు కూడా పాత నేరస్థులే. కురమాన శ్రీనివాసరావుపై 38 చోరీ కేసులు, సవర బోగేష్‌పై పది కేసులు, సవర సుదర్శన్‌రావుపై ఏడు కేసులు ఉన్నాయి. వీరంతా గతంలో జైలుకు వెళ్లి వచ్చారు. వీరు దొంగిలించిన సొత్తును భద్రపరచడం, విక్రయించడంలో పుల్లేటిగుర్తి చక్రధర్, దార రమేష్‌కుమార్ సహకరించారు. ఈ పాతనేరస్థులంతా జిల్లాకు చెందినవారే. ఈ ముఠాను పట్టుకోవడం ద్వారా కాశీబుగ్గ కేసుతోపాటు నరసన్నపేట, బత్తిలి పోలీస్‌స్టేషన్ల పరిధిలో జరిగిన మరో మూడు దొంగతనాల కేసులు కూడా పరిష్కారమయ్యాయని ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి తెలిపారు. కేసును ఛేదించిన కాశీబుగ్గ డీఎస్పీ షేక్ సాహబాజ్ అహ్మద్, సీఐలు రామకృష్ణ, ఇమ్మాన్యుయేల్ రాజు, ఎస్ఐ నరసింహమూర్తి, హెచ్‌సీ గవరయ్య, కానిస్టేబుళ్లు ఎస్. ఉషాకిరణ్, ఎ.నీలకంఠం, జి.షన్ముఖరావు, సీహెచ్‌వీ సత్యంను ఎస్పీ అభినందించారు.




## ఈ పంటతో బహుళ ప్రయోజనాలు



**సోంపేట జనవరి 20 (వార్త):** ఈ పంట ద్వారా రైతులకు బహుళ ప్రయోజనాలు చేకూరుతాయని కంచిలి మండల వ్యవసాయ అధికారి సురేష్ కుమార్ పేర్కొన్నారు. జలంత్రకోట రైతు సేవా కేంద్రం పరిధిలో నువ్వాగడ కాలనీలో మంగళవారం రైతులతో సమావేశమై ఈ పంట యొక్క ఉపయోగాలను వివరించారు. ఈ పంట నమోదుకు సంబంధించి సంబంధిత రైతుకు మూడుసార్లు వారి మొబైల్ కు సమాచారం వెళుతుందని తెలిపారు. పంట నమోదు చేసిన సందర్భం, గ్రామ వ్యవసాయ సహాయకులు పంట నమోదు చేసిన సందర్భం, పంట నమోదు పూర్తి చేసిన మూడవ సందర్భంలో చరవానికి సమాచారం వెళుతుందని అన్నారు. రైతు కన్ఫర్మేషన్ చేయడం ద్వారా తన భాగస్వామ్యాన్ని తెలియపరచి క్యూఆర్ కోడ్ మరియు పంట వెబ్లింగ్ ద్వారా ఈ పంట నమోదు వివరాలు పరిశీలించుకోవడంతో పాటు ఫిర్యాదు చేసే అవకాశం కూడా ఉంటుందని తెలిపారు. రైతులు ప్లే స్టోర్ నుంచి ఏపీ ఏ ఐ ఎం ఎస్ అనే రైతు యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. ఈ యాప్ ద్వారా వ్యవసాయ సమగ్ర సమాచారాన్ని తెలుసుకోవచ్చు అన్నారు. డ్రోన్ సేవలు గుర్చి వివరించారు.


## బియ్యపు గింజపై ..
# స్వర్ణ రథసప్తమి



రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉద యించే సూర్యుడి ప్రతిరూపాన్ని బంగారు రేకుపై ఆవిష్కరించిన అరుదైన కళాఖండం ఆకర్షణగా నిలిచింది. కాశీబుగ్గకు చెందిన సూక్ష్మకళాకారుడు కొత్తపల్లి రమేష్ ఆచారి ఈ ప్రత్యేక స్వర్ణకృతిని రూపొందించారు. సూర్యుడి ఆకృతిలోనే 'రథసప్తమి' అనే అక్షరాలను నైపుణ్యంగా పొందుపరిచి కళాత్మకతను చాటారు. ఈ లోగోను కేవలం 100 మిల్లీగ్రాముల బంగారు రేకుపై తయారు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ అరుదైన కళాఖండాన్ని ఆదిత్యునికి కానుకగా బహుమతిగా అంకితం చేయనున్నట్లు వెల్లడించారు. భక్తి, సంప్రదాయం, సూక్ష్మకళ సమ్మేళనంగా ఈ సృష్టి ప్రశంసలు అందుకుంటోంది. సూక్ష్మ కళాకారుడు రమేష్ ఆచారి రూపొందించిన కళాఖండాలు అపురూపంగా ఉండటంతో పలువురిని ఆకట్టుకున్నాయి. ప్రకృతి అందాలు, గ్రామీణ జీవనాన్ని చిత్రాల్లో సూక్ష్మంగా చిత్రీకరిస్తూ అంతర్జాతీయ, జాతీయ స్థాయి గుర్తింపు పొందాడు. అతి చిన్న జాతీయ జెండా, భారత మ్యాప్‌ను కేవలం 110 మిగ్రాముల స్వర్ణంతో తయారు చేసి ప్రత్యేకత సంపాదించాడు. ఈ మైక్రో ఆర్ట్‌లు అతి సూక్ష్మమైన నైపుణ్యాన్ని ప్రదర్శించి, స్థానిక స్వర్ణకళలో కొత్త ఆవిష్కరణలకు మార్గం సుగమం చేశాయి.

–పలాస

## సీఎం సహాయనిధి అందజేసిన అశోక్



**కవిటి, జనవరి 20(వార్త):** బంజుపుట్టుక గ్రామానికి చెందిన దూగాన లోకనాథంకు మంగళవారం ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ క్యాంపు కార్యాలయం వద్ద 55, 538 రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేశారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందిన నేపథ్యంలో ఎమ్మెల్యే అశోకుని కలసి పరిస్థితి వివరించడంతో ఆయన కృషి మేరకు ముఖ్యమంత్రి సహాయాన్ని అందించినందుకు లోకనాథం దంపతులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కవిటి పిఎసిఎస్ అధ్యక్షుడు బాసుదేవ్ ప్రధాన్ పాల్గొన్నారు.

## 134 మందికి కంటి పరీక్షలు



**పలాస, జనవరి 20(వార్త):** సర్వేంద్రుల్లో నయనం ప్రధానమని పలాస సత్యసాయి భక్తులు పేర్కొన్నారు. భగవాన్ శ్రీ సత్య సాయిబాబా వారి అనుగ్రహ ఆశీస్సులతో మంగళవారం విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ వారిచే ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. పలాస శ్రీ సత్యసాయి సేవాసమితి పరివేక్షణలో నిర్వహించారు. శంకర్ పౌండేషన్ వారిచే 134 మందికి పరీక్షలు నిర్వహించగా 68 మందికి రోగులకు నేత్ర సమస్యలు ఉన్నట్లు నిర్ధారణ చేశారు. ఈ కార్యక్రమంలో పలాస సత్యసాయి కన్వీనర్ పి శ్రీనివాసరావు, సభ్యులు కాంతేయుడు, మల్ల రామేశం, సాయి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన బీజేపీ నాయకులు



**పలాస, జనవరి 20(వార్త):** పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషను మర్యాదపూర్వకంగా మంగళవారం భారతీయ జనతా ఓబీసీ మోర్చా శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు లక్కోజు ధర్మారావు ఆధ్వర్యంలో జిల్లా ఓబీసీ నాయకులు బేటి అయ్యారు. అయ్యారు. పలాస ఎమ్మెల్యేతో కలిసి వివిధ శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు తెప్పల కృష్ణారావు, కార్యదర్శి బూర్జిపేట హరికృష్ణ, సోషల్ మీడియా కన్వీనర్ పేరాడ యోగి, ఐటీ కన్వీనర్ వమరవెల్లి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు బొండా శ్రీనివాసరావు, దున్న మాధవరావు, బమ్మిడి అరుణ్ కుమార్, హనుమంతు మురళి మోహన్ దొర, వీరగొట్టపు వెంకటరావు, సకాలభక్తుల షణ్ముఖరావు, బొమ్మాలి యాదవ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రైతు మొబైల్ యాప్‌ని సద్వినియోగం చేసుకోవాలి



**ఇచ్ఛాపురం, జనవరి 20 (వార్త):** బుడ్డేపుపేటలో ఏపీఏఐఎంఎస్ 2.0 యాప్ వినియోగంపై అవగాహన కల్పించారు. కిసాన్ డ్రోన్ కార్యక్రమం కింద డ్రోన్ బుకింగ్ సేవలపై రైతులకు అవగాహన కల్పించారు. ఆత్మ సౌజన్యం, కేంద్ర ప్రభుత్వ పథకాల కింద పప్పుధాన్యాలు, నూనెగింజల విస్తరణకు సంబంధించి ఈ సంవత్సరం చేపట్టబోయే డెమో ప్లాట్ల ప్రణాళికపై కూడా వివరించారు. సరైన విత్తనాల ఎంపిక, నేల ఆరోగ్య నిర్వహణ, నీటి వినియోగ సామర్థ్యం, సమగ్ర కీటక నిర్వహణ, సమయానుకూల ఎరువుల అప్లికేషన్ వంటి అంశాలను తెలిపారు. రాబోయే సీజన్‌లో ఎక్కువ దిగుబడులు,తక్కువ వ్యయంతో లాభదాయక వ్యవసాయం సాధించేందుకు డెమోల్లో పాల్గొని ఆధునిక తంత్రాలు అమలు చేయాలని రైతులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి అజయ్‌కుమార్ పర్యవేక్షణలో, గ్రామ వ్యవసాయ సహాయకురాలు సునీత ఆధ్వర్యంలో జరిగింది. గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఆర్ఆర్ ఎంటర్‌ప్రైజెస్ లక్కీడ్రా విజేతలు వీరే

**ఇచ్ఛాపురం, జనవరి 20 (వార్త):** ఇచ్ఛాపురంలోని అర్అర్ ఎంటర్ ప్రైజెస్‌లో సంక్రాంతి సందర్భంగా బంపర్ లక్కీ డ్రా నిర్వహించారు. మంగళవారం తీసిన డ్రా లో విజేత లకు బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి త్రిబుల్ డోర్ ఐరన్ బీరువా విజేత ఎం. నీలవేణి (ఈదుపురం)ద్వితీయ బహుమతి జీబ్రానిక్ 400 వాట్స్ 5.1 హోమ్ థియేటర్ విజేత ఎం. రాజారామ్ (బెజ్జిపద్ర)తృతీయ బహుమతి రోలింగ్ చైర్. విజేత ఎర్ర సరస్వతి (రఘునాథపురం) లు గెలుపొందారు. డ్రాలో పాల్గొన్న కస్టమర్స్ అందరికీ కన్సిలేషన్ బహుమతి అందించారు. ఆర్ ఆర్ ఎంటర్ప్రైజెస్ ప్రొప్రైటర్ ఉప్పాడ రాజారెడ్డి ఆధ్వర్యంలో రాంప్రసాద్ మాస్టారు, పాక తులసీదాసు, ఆసి జగన్మోహన్ రెడ్డి, సదాశివుని శ్రీను, దుర్యోధన తదితరులు పాల్గొన్నారు. 200 మంది కి పైగా కస్టమర్స్ ఈ లక్కీ డ్రా లో పాల్గొనేందుకు షాప్ కి వచ్చారు. వాళ్ళందరి సమక్షంలో లక్కీ డ్రా తీశారు. డబ్బూరు దుర్గారావు కూడా పాల్గొన్నారు.




# పలాస అభివృద్ధికి పెద్దపీట

**-రూ. 50 లక్షల పనులు ప్రారంభం -త్వరలో రూ.2 కోట్ల పనులకు శ్రీకారం -ఎమ్మెల్యే శిరీష**



**పలాస, జనవరి 20(వార్త):** పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి తమ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే గౌతు శిరీష స్పష్టం చేశారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డులో, బడ్డీ పోలమ్మ గుడి సమీపంలో సుమారు రూ. 50 లక్షల విలువైన అభివృద్ధి పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా రానున్న కాలంలో మరో రూ. 2 కోట్ల నిధులతో మరిన్ని పనులు చేపట్టనున్నట్లు ప్రకటించారు. అన్నపూర్ణ ఆశ్రమం శివారు ప్రాంతంలోని బడ్డి పోలమ్మ గుడి వద్ద జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గౌతు శిరీష, కూటమి నాయకులతో కలిసి రెండు సీసీ రోడ్లు, కాలువలు, కంచర వీధి సమీపంలో రెండు పవర్ బోర్లను ప్రారంభించారు. ఈ పనుల ద్వారా స్థానిక ప్రజల చిరకాల సమస్యలు తీరనున్నాయని, మెరుగైన రవాణా, తాగునీటి సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఆమె తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో త్వరలోనే సుమారు 30 రకాల అభివృద్ధి పనులను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఇందుకోసం మున్సిపల్ నిధుల నుంచి దాదాపు రూ. 2 కోట్లు కేటాయించినట్లు ఆమె తెలియజేశారు. ఈ పనుల ద్వారా పట్టణ స్వరూపాన్ని మార్చడంతో పాటు, ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రజుల, సంక్షేమం పట్ల తమ కూటమి ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను ప్రభుత్వ నిబద్ధత ఈ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల తెలియజేస్తున్నాయని ఎమ్మెల్యే అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి, నియోజకవర్గ సమగ్రాభివృద్ధే లక్ష్యంగా తాము పనిచేస్తున్నామని, రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలను ప్రజల ముందుకు తీసుకువస్తామని ఆమె పేర్కొన్నారు. పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు మాట్లాడుతూ పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ 23, 22 వార్డులలో 22 లక్షల రూపాయలు జనరల్ ఫండ్ తో సిసి రోడ్డు, 15 లక్షల రూపాయలు సీసీ కాలువలు, ఐదు లక్షలతో పవర్ బోరు, కంచర వీధులు ఐదు లక్షలతో పవర్ బోరు అభివృద్ధి కార్యక్రమాలుకు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. రాజకీయాలకు పార్టీలకు అతీతంగా అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం, పాలకమండలి సహకారంతో కోట్లాది రూపాయలుతో అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. ప్రధానంగా కేటీ రోడ్డు 80 అడుగుల వెడల్పుతో ఎలక్ట్రికల్ పోల్స్ కొత్తవి వేస్తూ ఇరువైపులా కొత్త డ్రెన్ను ఫుట్పాతులు ఏర్పాటు చేస్తూ, నెహ్రూ పార్క్ కొత్త లైటింగ్ ఏర్పాటు చేస్తూ కాంపౌండ్ వాల్ కొత్త వాకింగ్ ట్రాక్, కేటి రోడ్డు సెంటర్ పోల్స్ కు లైటింగ్ ఏర్పాటు చేయడం పెయింటింగ్ వేయడం జరిగిందని చెప్పారు. వివిధ వార్డు లలో సీసీ కాలువలు, సిసి రోడ్స్ ముఖ్యంగా శానిటేషన్కు సంబంధించి ప్రత్యేక చర్యలు 45 లక్షల రూపాయలతో కాంపాక్ట్ వెహికల్ ఇంటింటికి డస్ట్ బిన్స్ ఇవ్వడం జరిగిందని చెప్పారు. పట్టణానికి అతి ముఖ్యమైన త్రాగునీరుకు సంబంధించి ఉద్దానం సుజలధార నిరంతరము త్రాగునీరు సరఫరాకు నిధులు సమకూర్చి పనిచేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఏపీటీపీసీ చైర్మన్ వజ్జ బాబురావు, పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ కూటమి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## శక్తి యాప్‌తో ప్రతి ఒక్కరికీ రక్షణ




**పోలాకి, జనవరి 20(వార్త):** శక్తి యాప్ ద్వారా ప్రతి ఒక్కరికి, ముఖ్యంగా మహిళలు మరియు విద్యార్థినులకు మెరుగైన రక్షణ లభిస్తుందని శక్తి టీం హెడ్ కానిస్టేబుల్ ఎం.గిరిధర్, మహిళా కానిస్టేబుల్ జి.యమున తెలిపారు. మంగళవారం పోలాకి మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు శక్తి యాప్‌పై అవగాహన సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆపద సమయంలో శక్తి యాప్‌ను ఉపయోగించడం ద్వారా తక్షణమే పోలీస్ సహాయం అందుతుందని వివరించారు. ముఖ్యంగా విద్యార్థినుల భద్రతకు ఈ యాప్ ఎంతో ఉపయోగకరమని, ప్రతి ఒక్కరూ తమ మొబైల్‌లో శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసి వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని శక్తియాప్ పనితీరుపై సందేహాలను నివృత్తి చేసుకున్నారు. సమాజంలో భద్రతపై అవగాహన పెంపొందించేందుకు ఈ కార్యక్ర మాలు మరింత విస్తృతంగా నిర్వహించాలని పలువురు అభిప్రాయపడ్డారు.

# మందస రోడ్ రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేయండి



**మందస, జనవరి 20(వార్త):** మందస రోడ్ రైల్వేస్టేషన్‌ను అభివృద్ధి చేయాలని మందస రోడ్ రైల్వే స్టేషన్ అభివృద్ధి సాధన కమిటీ సభ్యులు కొత్ర ఆనందరావు, గొలుసు చంద్రశేఖర్, సీపాన రాజు కోరారు. ఈ మేరకు వారు వినతిపత్రాన్ని మందస రోడ్డు రైల్వే స్టేషన్ సూపరింటెంట్ హరిహరగోపాల్ కు అందజేశారు. మందస రోడ్ రైల్వే స్టేషన్ లో అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి అలాగే కొన్ని ట్రైన్స్ హాల్టింగ్ కోసం సూపరింటెంట్ హరిహరగోపాల్ స్వయంగా కలిసి, వినతి అందజేశామని వారు చెప్పారు. ముఖ్యంగా 17015 భువనేశ్వర్ సికింద్రాబాద్ విశాఖ ఎక్స్ప్రెస్, 18525 బ్రహ్మపూర్ విశాఖపట్నం ఇంటర్సిటీ ఎక్స్ప్రెస్, 18117 రూర్కెలా గున్పూర్ రాజ్యరాణి ఎక్స్ప్రెస్, 18463 భువనేశ్వర్ బెంగళూరు ప్రశాంతి ఎక్స్ప్రెస్, 68433 కటక్ గుణుపూర్ మెనూ పాసింజర్.. ఈ ఐదు ట్రైన్స్ మందస రోడ్డు రైల్వే స్టేషన్ హరిపురంలో హాల్టింగ్ ఇవ్వాలని కోరారు. గతంలో చాలాసార్లు దివంగత కింజరాపు ఎర్రన్నాయుడు, కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి తో పాటు అనేకమంది ప్రజాప్రతినిధులకు, పార్లమెంట్ సభ్యులకు వినతిపత్రాలు అందజేశామన్నారు. ఇటీవల కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకు కూడా ఎన్నోసార్లు వినతి పత్రం ఇచ్చామన్నారు. ఖుర్దా డివిజన్ డీఆరచవతీతీచంకు రిజిస్టర్ పోస్ట్ చేశామన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ ప్రాంతీయుల అభ్యర్థనను మన్నించి, పరిశీలించి మందస రోడ్లో విశాఖ తదితర ట్రైన్లు కు హాల్ట్ కల్పించాలన్నారు. చుట్టుపక్కల ప్రయాణికుల కార్యక్రమంలో మందస రోడ్ రైల్వే స్టేషన్ అభివృద్ధి సాధన కమిటీ సభ్యులు కొత్ర ఆనందరావు, గొలుసు చంద్రశేఖర్, సీపాన రాజు తదితరులు పాల్గొన్నారు.

## సాగులో యాజమాన్య పద్ధతులు పాటించాలి



**నరసన్నపేట, జనవరి 20(వార్త):** ఖరీఫ్ అనంతరం కొనసాగుతున్న అపరాల సాగులో రైతులు తప్పనిసరిగా యాజమాన్య పద్ధతులు పాటించాలని వ్యవసాయ శాఖ అధికారి వై.సూర్యకుమారి తెలిపారు. మంగళవారం నరసన్నపేట మండలం చోడవరం సచివాలయ పరిధిలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ఆమె రైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పెసలు, మినప పంటలకు మంచు వల్ల తీవ్ర నష్టం కలిగే అవకాశముందని ఆమె హెచ్చరించారు. కావున రైతులు ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకుని పంటలను రక్షించుకోవాలని సూచించారు. ముఖ్యంగా సాగునీటి యాజమాన్యం, తగిన పోషకాలు, తెగుళ్ల నియంత్రణపై శ్రద్ధ వహించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు తమ సాగుకు సంబంధించిన సమస్యలను అధికారులకు వివరించగా, వాటిపై పరిష్కార మార్గాలను సూచించారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు రైతులకు ఎంతో ఉపయోగకరమని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.

## ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌నకు ఇందుమతి




**నరసన్నపేట, జనవరి 20(వార్త):** సత్యవరం ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని ఇందుమతి ఎవరెస్ట్ బేస్ క్యాంప్ శిక్షణకు ఎంపికైనట్లు పాఠశాల హెచవతీతీచం రత్నమాల తెలిపారు. కడప జిల్లా గండికోటలో జనవరి 22వ తేదీ నుంచి ఐదు రోజుల పాటు నిర్వహించనున్న ఈ ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో ఇందుమతి పాల్గొననున్నారు అని ఆమె వివరించారు. ఇటీవల జిల్లా స్థాయిలో నిర్వహించిన దివ్యాంగుల పరుగు పందెంలో ఇందుమతి ప్రథమ స్థానాన్ని సాధించి తన ప్రతిభను నిరూపించుకుంది. ఆమె క్రీడా ప్రతిభతో పాటు సాహస కార్యక్రమాల్లో ముందుండటం పాఠశాలకే గర్వకారణమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని ఇందుమతిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఇందుమతి విజయం ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## రహదారి నిర్మించారు.. రక్షణ మరిచారు

**- ప్రమాదాలకు ఆహ్వానం పలుకుతున్న వేంకటేశ్వర ఆలయ రహదారి**

**నరసన్నపేట, జనవరి 20(వార్త):** నరసన్నపేటలోని వేంకటేశ్వర ఆలయ రహదారిలో రెండేళ్ల క్రితం ఉపాధి హామీ నిధులతో రహదారి నిర్మాణాన్ని పక్కాగా చేపట్టారు. అయితే అదే ప్రాంతంలో చెరువు నీరు బయటకు వెళ్లేందుకు ఏర్పాటు చేసిన కల్వర్టుపై అవసరమైన రక్షణ చర్యలు చేపట్టకపోవడం తీవ్ర ఆందోళనకు కారణమవుతోంది. కల్వర్టు వద్ద గార్డురాళ్లు, హెచ్చరిక బోర్డులు, ప్రతిబింబించే సూచికలు లేకపోవడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ప్రత్యేకించి రాత్రి వేళల్లో పట్టణానికి కొత్తగా వచ్చే ప్రయాణికులు ఈ ప్రమాదకర స్థితిని గమనించలేక ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు వాపోతున్నారు. చిన్నపాటి నిర్లక్ష్యం పెద్ద ప్రమాదాలకు దారి తీస్తోందని, తక్షణమే రక్షణ గోడలు, హెచ్చరిక సూచికలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. రహదారి నిర్మాణంతో అభివృద్ధి సాధించినప్పటికీ భద్రతను విస్మరించడం సరికాదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అవసరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## 23న కె.నారాయణలో సామూహిక అక్షరాభ్యాసం



**మందస, జనవరి 20(వార్త):** కుంటికోట కె.నారాయణ స్కూల్‌లో ఈ నెల 23న సామూహిక అక్షరాభ్యాసం నిర్వహిస్తున్నట్టు కె.నారాయణ స్కూల్ కరస్పాండెంట్ గుంట రోహిణీశంకర్, డైరక్టర్లు గుంట అరవింద్, బుద్ధసూర్య చెప్పారు. తొలి అడుగు పేరిట ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. అక్షరాభ్యాసం... ఆనందంగా కొనసాగే విద్యా ప్రయాణానికి ఆరంభమని, వ్యక్తిని శక్తిగా మార్చగలిగే అద్భుత సాధనం విద్యని వారన్నారు. వసంత(శ్రీపంచమి)పంచమి సందర్భంగా శ్రీసరస్వతీ దేవి ఆశీస్సులతో, ప్రముఖ వేద పండితుల సమక్షంలో హోమం, పూజా కార్యక్రమం నిర్వహిస్తున్నదని, శుక్రవారం ఉదయం 10గంటల నుండి చిన్నారులచే అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. చిన్నారుల తల్లిదండ్రులు పసుపు, కుంకుమ, అక్షితలు, గరికపూసలు, చందనం, దీపం, తమలపాకులు, చెక్కలు-15, అగర బత్తులు, కర్పూరం, కొబ్బరికాయలు-2, అరటి పండ్లు-6, బియ్యం 3కిలోలు, పువ్వులు తీసుకురావాలని, పలక, బలపం పాఠశాలలో ఉచితంగా ఇస్తామన్నారు. మనసులను శక్తి వంతం చేయడం, భవిష్యత్తులను రూపొందించడం, పిల్లల భవిష్యత్తుకు మంచి విద్య, మేధో వికాసా నికి వేసే తొలి పునాదిగా ముందుకు వెళ్తున్నామన్నారు. తొలి అడుగు సరిగ్గా పడితే, విద్యా ప్రయాణం ఆనం`ంగా సాగుతుందని, మనసులను శక్తివంతం చేయడం, భవిష్యత్తును రూపొందించడమే తమ నమ్మకమన్నారు. రిజిస్ట్రేషన్‌కు 6305930845, 7013872313, 9550291210 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

# ఉపాధి హామీలో గోల్‌మాల్‌పై దర్యాప్తు

- పని ఒకరిది.. వేతనం ఒకరిది
-ఉపాధి హామీ సిబ్బందిని
నిలదీసిన బాధితుడు చిన్నారెడ్డి
-కలెక్టర్ కు ఫిర్యాదు
- దిగివచ్చిన ఉపాధిహామీ సిబ్బంది



**సంతబొమ్మాళి, జనవరి 20(వార్త):** ఒకరు చేసిన పని చేస్తే మరొకరి అకౌంట్లో పేమెంట్ ఎలా వేశారని డుమ ఏపీడి పి.శైలజ ఎదుట ఉపాధి హామీ సిబ్బందిని బాధితుడు సుగ్గు చిన్నారెడ్డి మంగళవారం నిలదీశారు. మండలం ఆకాశలక్కవరం గ్రామంలో 2017- 18 సంవత్సరంలో వర్క్ ఐడి 70064 సంబంధించి వేసిన గ్రావెల్ రోడ్డు పెండింగ్ బిల్లు తనకు చెల్లించకుండా వెశీడర్ ద్వారా ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ పరపటి.అప్పలరాజు అకౌంట్ కు గత ఏడాది ఆగస్టు నెలలో జమ చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ పేమెంట్ విషయమై గత నాలుగు నెలలుగా మండల ఉపాధి హామీ ఎపిఓ పంగ నరసింహమూర్తిని అడగగా పట్టించుకోకుండా కుంటి సాకులు చెబుతున్నారని అన్నారు. నా పెండింగ్ పేమెంట్ ఇతరులకు ఆకౌంటుకు జమ చేసిన ఏపీఓ నరసింహమూర్తి, ఇతర సిబ్బందిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు ఈనెల 12న స్పందనలో ఫిర్యాదు చేసినట్లు బాధితులు చిన్నారెడ్డి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయడంతో డుమ అధికారులు స్పందించారు. మంగళవారం టెక్కలి డుమ ఏపీడి పి.శైలజ గ్రావెల్ రోడ్డును పరిశీలించారు. నేను చేసిన గ్రావెల్ రోడ్డు పనికి సంబంధించి పెండింగ్ బిల్లులు వేరొక ఆకౌంటుకు గత ఏడాది ఆగస్టు నెలలో జమ చేసిన ఇంతవరకు డబ్బులు ఎందుకు చెల్లించలేదని ఏపిడిని బాధ్యతలు చెన్నారెడ్డి ప్రశ్నించారు. ఈ పనికి సంబంధించి క్వాలిటీ కంట్రోల్ అధికారులు తనిఖీలు చేశారని, సోషల్ ఆడిట్ కూడా అయిందని ఏపీడి దృష్టికి ఫోటోలు ఆధారాలతో బాధితుడు చిన్నారెడ్డి చూపించారు. అక్కడే ఉన్న ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ అప్పలరాజు కలుగజేసుకొని ఇక్కడ రోడ్డుపనే జరగలేదని అందుకే నా అకౌంట్ కు వేసిన డబ్బులు ఇవ్వలేదని ఏపీడి శైలజకు సమాధానం ఇచ్చారు. అన్ని ఆధారాలు ఉంటే నీవు ఇక్కడ పని జరగలేదని ఎలా చెప్తున్నావ్ అంటూ ఫీల్డ్ అసిస్టెంట్ అప్పలరాజు పై ఏపీడి శైలజ ఆగ్రహం వ్యక్తం చేశారు. నీ బ్యాంక్ అకౌంట్ కు పడిన డబ్బులు మొత్తం బాధితుడు సుగ్గు చిన్నారెడ్డి కు చెల్లించాలని ఏపీడి ఆదేశించారు. వెంటనే ఫోన్ పే ద్వారా చిన్నారెడ్డికి పెండింగ్ అమౌంట్ ను వెశీడర్ అయినా ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ అప్పలరాజు చెల్లించారు. గత ఏడాది ఆగస్టు నెలలోనే వెండర్ అకౌంట్లకు పెండింగ్ బిల్లులు మొత్తాన్ని జమ చేశారని ఏపీడి శైలజ అన్నారు. మండలంలో ఉన్న అందరికీ పెండింగ్ బిల్లులు చెల్లించాలని మరోసారి ఇలాంటి సమస్య వస్తే చర్యలు తప్పవని ఏపీవో నరసింహమూర్తిని అన్నారు. ఈమెతోపాటు ఈసీ గట్టి రాము, టెక్నికల్ అసిస్టెంట్ రామకృష్ణ ఉన్నారు.

## గ్రామగ్రామాన పశువైద్య శిబిరాలు




**జలుమూరు, జనవరి 20(వార్త):** జలుమూరు మండలంలోని పలు గ్రామాల్లో పశు వైద్య శిబిరాలను విజయవంతంగా నిర్వహించారు. పశువైద్యాధికారి పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన ఈ శిబిరాల్లో పశువులకు సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన చికిత్సలు అందించారు. శిబిరాల్లో దూడలకు నట్టల నివారణ మందులు వేశారు. అలాగే కోళ్లకు వివిధ రోగాల నివారణకు టీకాలు వేశారు. గర్భకోశ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న పశువులకు ప్రత్యేక చికిత్సలు చేసి, అవసరమైన మందులను రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ ఎం.దీప్తి పాల్గొని రైతులకు పశువుల ఆరోగ్య పరిరక్షణపై సూచనలు ఇచ్చారు. మండలంలోని పశువైద్య సిబ్బంది సైతం చురుకుగా పాల్గొని శిబిరాల నిర్వహణను సమర్థవంతంగా నిర్వహించారు. ఈ శిబిరాల ద్వారా రైతులకు ఎంతో మేలు జరిగిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## పారిశుద్ధ్య లోపంతో ప్రజలు సతమతం



**నరసన్నపేట, జనవరి 20(వార్త):** నరసన్నపేటలో పారిశుద్ధ్య సమస్యలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయి. పట్టణంలోని పలు వీధులు చెత్త నిల్వలతో నిండిపోయి దుర్గంధం వెదజల్లుతున్నాయి. సంక్రాంతి పండుగకు ముందు నుంచి చెత్త సేకరణ సక్రమంగా జరగకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీధుల్లో పేరుకుపోయిన చెత్త వల్ల దోమలు, ఈగలు విపరీతంగా పెరిగి ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారిందని వారు ఆందోళన చెందుతున్నారు. ఈ పరిస్థితి కొనసాగితే అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని మండల పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ మదీనా పేర్కొన్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి చెత్త సేకరణను పునఃప్రారంభించి, పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. పట్టణ పరిశుభ్రతపై దృష్టి సారించి ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలని స్థానికులు మున్సిపల్ అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

## టీడీపీ సీనియర్ నేత 'ఇల్ల జోగారావు' మృతి



**మందస, జనవరి 20(వార్త):** సొండిపూడి మాజీ సర్పంచ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఇల్ల జోగారావు మంగళవారం మరణించారు. జోగారావు కుటుంబం సొండిపూడి అభివృద్ధిలో ఎంతో కీలకంగా వ్యవహరించింది. మందస మండలంలోని సొండిపూడి గ్రామానికి చెందిన జోగారావు సర్దార్ గౌతు లచ్చన్న శిష్యునిగా పని చేశారు. అనంతరం మాజీ మంత్రి గౌతు శ్యామసుందర శివాజీ రాజకీయాల్లో చురుకుగా ఉన్న సమయంలో జోగారావు అనుచరునిగా పని చేసి, ఈ ప్రాంతంలో కీలకంగా వ్యవహరించారు. సొండిపూడి పంచాయతీ సర్పంచ్ గా రెండుసార్లు ఆయన పని చేశారు. అనంతరం ఆయన భార్య మందస పీఏసీఎస్ పుష్పవతి ఛైర్మన్ గా పని చేశారు. ఆయన కుమారుడు ఇళ్ల షణ్ముఖరావు భార్య ఇల్ల శుభలక్ష్మి సొండిపూడి సర్పంచ్ గా పని చేశారు. రాజకీయంగా ఎంతో పలుకుబడి ఉన్న జోగారావు కుటుంబం సొండిపూడి పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించింది. కరోనా సమయంలో ఇల్ల షణ్ముఖరావు మరణించారు. అంతకు ముందు ఇల్ల పుష్పవతి మరణించారు. తెలుగుదేశం పార్టీకి, సొండిపూడి ప్రాంతానికి ఎన్నో మంచి సేవలు అందించిన ఇల్ల కుటుంబానికి చెందిన పుష్పవతి, షణ్ముఖరావులు మరణించగా.. మంగళవారం జోగారావు మరణించడంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఆయన మృతి పట్ల పలువురు సంతాపం తెలిపారు.

## కుటుంబసభ్యుల్లా సాయం చేశారు



**మందస, జనవరి 20(వార్త):** వారందరిదీ కార్మిక లోకం... వారిలో ఒక కార్మికుడు మరణిస్తే కుటుంబ సభ్యుల్లా సాయం చేశారు.. మృతుని కుటుంబానికి మోటార్ యూనియన్ ఆర్థిక సహాయం. రాణిగాం గ్రామానికి చెందిన శ్రీ బైకల పోలమ్మ మోటార్ యూనియన్ సభ్యుడు ఇరోతు యాదవరావు అనారోగ్యంతో ఇటీవల ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. మందస మండలంలోని హరిపురం-బాలిగాం శ్రీబైకల పోలమ్మ తుఫాన్ యూనియన్ అధ్యక్షుడు పి.జానకిరావు, వైస్ ప్రెసిడెంట్ చీకటి దుర్గాప్రసాద్ సంఘ ప్రతినిధులు ఇరోతు యాదవరావు కుటుంబానికి రూ.17500లు నగదు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో శ్రీ బైకల పోలమ్మ సంఘ ప్రతినిధులు జె.ప్రశాంత్, సంతోష్, సాయి, మణి, బైరి, వై.జగ్గారావు కె.హరి పాల్గొన్నారు.

## సాడి బాలయ్యకు ఘన నివాళి

**ఇచ్ఛాపురం, జనవరి 20(వార్త):** ముచ్చింద్ర గ్రామ పెద్ద, ప్రస్తుత నీటి సంఘ అధ్యక్షులు సాడి బాలయ్య ఇటీవలి మృతి చెందారు. స్థానిక టీడీపీ నాయకులు నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ దక్కత ఢిల్లీరావు, టీడీపీ మండలాధ్యక్షులు లోపింటి పద్మనాభం, ప్రధాన కార్యదర్శి కామేశ్వరరావు, సాడి సహదేవ్, మేరుగు సూర్యనారాయణ, కె.రామారావు, వి. ధర్మరాజు,, కాళ్ళ గోపి, డి.రామరావు,ఉగ్రపల్లి శంకర్ నారాయణ చంద్ర శేఖర్, ఆసి మాధవ్, బోర ప్రసాద్, ఎర్రయ్య, కిరమణి, డిల్లీ,మోహన్ రావు. సారధి, గణపతి, ఆశి కోటేశ్వరరావు,ఎన్. పీతాంబర్, నాగరాజు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## శత శాతం సబ్సిడీతో మత్స్యకారులకు చేప పిల్లలు

- ఎస్.కె బాలేరు చెరువు లో చేపపిల్లలను
విడుదల చేసిన ఎమ్మెల్యే గోవిందరావు



**ఎల్ఎన్ పేట, జనవరి20 (వార్త):** ఎస్.కె బాలేరు గ్రామం చెరువులో పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు శుక్రవారం చేపపిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో ఉన్న మత్స్యకారులకు రాష్ట్ర ప్రభుత్వం వంద శాతం సబ్సిడితో చేప పిల్లలను అందజేస్తుందన్నారు. అలాగే సీతంపేట ఐటిడీఏ సబ్ ప్లాన్ మండలాల పరిధిలో ఉన్న 2,600 గిరిజన మత్స్యకారుల కుటుంబాలకు 21లక్షల చేప పిల్లలను ఉచితంగా అందించాలనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని గిరిజన మత్స్యకారుల సేవలో వారికి ఆర్థిక భద్రత,ఆహార భద్రత, ఉపాధి భద్రత మునుపెన్నడూ లేని విధంగా ప్రభుత్వం చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు మెండ మనోహర్, మండల యువ నాయకులు అంపిలి పోలినాయుడు,సర్పంచ్ లు వెలమల గోవిందరావు, నడిపిల్లి నారాయణరావు, మాజీ సర్పంచులు మహంతి సూర్యనారాయణ, జమ్మి మోహన్ రావు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతాడ శ్రీనివాసరావు కోపరేటివ్ డైరెక్టర్ యారబాటి రాంబాబు మండల కమిటీ సభ్యులు భద్రయ్య తెలుగుదేశం సీనియర్ నాయకులు మొగిలి తులసీరావు, బాసూరు కాళిదాసు, బోర గోపాలరావు పారశెల్లి గజపతిరావు, మొగిలి చంద్రరావు, లోతుగడ్డ శ్రీనివాసరావు, లంక బుజ్జి, చింతాడ గోవిందరావు, బుక్క బాలకృష్ణ, బుక్క కృష్ణారావు, రాము, నిక్కు పెంటన్న శ్యామ్ సుందర్,కరువు నాయుడు సవరకగేశ్వరరావు, సవర సంజయ్, గిరిజన మత్స్యకారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ చూపిన కొత్తపల్లి విద్యార్థులకు అభినందన



**మందస, జనవరి 20(వార్త):** సంక్రాతి సెలవుల్లో జరిగిన పలు క్విజ్ పోటీలలో కొత్తపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారని ప్రధానోపాధ్యాయుడు కూన వేణుగోపాలరావు తెలిపారు. మందస మండలంలోని బాలిగాం గ్రామంలో జరిగిన జిల్లా స్థాయి క్విజ్ పోటీల్లో పాఠశాలకు చెందిన 6వ స్థానంలో నిలిచి ఒక షీల్డ్ రూ.500లు నగదు బహుమతి, సోంపేట మండలం ఎకువూరు గ్రామంలో జరిగిన జిల్లా స్థాయి క్విజ్ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి ఒక షీల్డ్, రూ.7000లు నగదు బహుమతిని కైవసం చేసుకున్నారు. సంక్రాతి సెలవుల్లో సత్తా చాటిన విద్యార్థులు నెయ్యల భార్గవి, కోమటి జ్ఞానేశ్వరి, గౌతమ్ సింగ్ టాకూర్, కోమటి శ్రీజలను ప్రత్యేకంగా అభినందించారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని మిగిలిన విద్యార్థులు కూడా భవిష్యత్ లో రాణించాలని కోరారు. విద్యార్థులని అభినందించిన వారిలో ఉపాధ్యాయులు గవ్వ భీమారావు, జి.జానకమ్మ, ఎం.లక్ష్మణరావు, ఎ.అప్పారావు, బి.పాపమ్మ, ఎం.చిత్రసేను, జి.సూర్యనారాయణ, జి.చిన్నికృష్ణ, ఎం.దామోదరం, జి.గోపాలకృష్ణ, బి.రమేష్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## నారాయణపురం, సరియాపల్లిలో ఉచిత పశు వైద్య శిబిరాలు

**మందస, జనవరి 20(వార్త):** మందస, హరిపురం పశువైద్యాధికారులు డాక్టర్ దువ్వాడ శ్రీకాంత్, డాక్టర్ కిల్లి ఉమాభారతిల ఆధ్వర్యంలో మందస మండలంలోని నారాయణపురం, సరియాపల్లి సచివాలయాల పరిధిలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. కార్యక్రమంలో రెండు సచివాలయాల పరిధిలో ఉన్న గ్రామాలలో వ్యాధి నిరోధక టీకాలు వేయడం, దూడలకు అంతర పరాన్నజీవులు మందులు తాగించారు. పాడి రైతులకు పశు పోషణలో తీసుకోవాల్సిన మేలైన యాజమాన్య పద్ధతులు, పశు బీమా, పశుగ్రాసం సాగు తదితర అంశాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రతినిధి కేశవరావు, కార్యదర్శి కూర్మారావు, బొంగు దామోదర, మల్లేన జనార్ధన, సివంగి మురళి, సివంగి వాసు, మడియా ధర్మారావు, గౌరకల వెంకటరావు, మల్లేన దుర్యోధన, ఇతర పాడి రైతులతో పాటు సిబ్బంది ధర్మేంద్ర, ప్రసన్న, రవి, కళ్యాణ్, ఇంతియాజు, మురళి, నిత్యానందం, పార్వతి, రాజ్యలక్ష్మి, ఉమ, మాసయ్య, సురేష్, విజయానంద్, శ్రావణి, ఎంపీవీసీ సిబ్బంది పాల్గొన్నారు.



# 'అక్షర ఆంధ్ర' (ఉల్లాస్)పై అవగాహన





**కొత్తూరు, జనవరి 20 (వార్త):** నిరక్షరాస్యతను నిర్మూలించడమే లక్ష్యంగా 'అక్షర ఆంధ్ర' (ఉల్లాస్) కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కొత్తూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధి హామీ ఏపీఓ, వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వెలుగు సిబ్బందితో ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. మార్చి 4వ తేదీ నాటికి మండలంలోని ప్రతి నిరక్షరాస్యుడినీ అక్షరాస్యులుగా మార్చడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ బాధ్యతను వాలంటీర్లు ప్రధానంగా భుజానికెత్తుకోవాలని, వారికి వెలుగు విఓఏలు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు పూర్తిస్థాయిలో సహకారం అందించి సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాస్టర్ ట్రైనర్లు (మీరుం) కె. చంద్రకాంత్, వై. సత్యనారాయణ గారు సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. నిరక్షరాస్యుల గుర్తింపు, వారికి బోధన, పురోగతిని ఎప్పటికప్పుడు సంబంధిత వెల్ఫేర్ అసిస్టెంట్లు 'ఉల్లాస్' యాప్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియలో ఎటువంటి జాప్యం జరగకూడదని సూచించారు.

ఈ సమీక్షా సమావేశంలో మండల విద్యాశాఖ అధికారులు గోవిందరావు, శ్రీనివాసరావు, ఉపాధి హామీ ఏపీఓ ప్రేమలత, టెక్నికల్ అసిస్టెంట్లు, క్లస్టర్ కోఆర్డినేటర్లు (జజం), వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పండగ పూటా.. పానీ లేదాయె..!

-మూడు రోజులుగా
ఇచ్ఛాపురంలో నీటి సరఫరా బంద్
-కనీస సమాచారం ఇవ్వని అధికారులు
-సంక్రాంతి బంధువులతో ప్రజలు అవస్థలు



**ఇచ్ఛాపురం, జనవరి 20 (వార్త):** ఇచ్ఛాపురం మున్సిపాలిటీ ప్రజలు గత వేసవిలో తాగునీటి కోసం పడిన ఇబ్బందులు ఇంకా మర్చిపోక ముందే ఈ ఏడాది ఆరంభం లో తాగునీటి సమస్య చవి చూసారు.ఈ సారి నీటి ఎద్దడి సమస్య కాదు నది లో పుష్కలంగా నీరు ఉంది.కానీ సంతపేట పంప్ హౌస్ వద్ద పైప్ లైన్ బద్దలు కావడంతో తాగునీటి సరఫరా నిలిచిపోయింది. ఒకరోజు కాదు ఏకంగా మూడు రోజులు నీటి సరఫరా లేదు.లైటింగ్ పనులు నిమిత్తం స్తంభాలు తెచ్చి పైప్ లైన్ పై పడేయడం తో పైప్ లైన్ బద్దలు అయ్యింది. దీంతో నీటి సరఫరా కి అంతరాయం ఏర్పడింది. పండుగ పూట కూడా పానీ కష్టాలు ఏమిటని ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు. సంక్రాంతి వచ్చిన చుట్టాలు ముక్కనుమ తర్వాత శనివారం నుండి తిరుగు ప్రయాణం కోసం ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో ఇంటి నిండా చుట్టాలు ఉన్న తాగడానికి చుక్క నీరు లేక ఇక్కట్లు పడ్డారు. ఎదో సాంకేతిక సమస్య వచ్చి ఉంటుంది ఆదివారం లేదా సోమవారం నీరు వస్తోంది అని భావించారు. కానీ మున్సిపల్ అధికారులు సిబ్బంది సంక్రాంతి సంబరాలు నుండి బయట పడ్డట్టు లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కనీసం సమాచారం కూడా ఇవ్వలేదు. పత్రిక ముఖంగా కానీ వేరే మాధ్యమాల ద్వారా కానీ ముందస్తు సమాచారం లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. విజయవాడ విశాఖపట్నం ల నుండి పార్ట్ లు తెప్పించి మంగళవారం సాంకేతిక మరమ్మతులు చేపట్టారు. బుధవారం నుండి నీటి సరఫరా పునరుద్ధరణ అవుతోందని తెలుస్తోంది.



# ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలి




**మందస, జనవరి 20(వార్త):** పొదుపు సంఘాలలో మహిళలు తీసుకున్న రుణాన్ని సద్వినియోగపరచుకొని, ఒక ఎంటర్ప్రైనరుగా తయారు కావాలనే, ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా అందరూ పని చేయాలని వెలుగు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు అన్నారు. మండల వెలుగు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈనారీ.. సీఆర్పీల శిక్షణా సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పంచ సూత్రాలు పాటిస్తూ, పుస్తక నిర్వహణ బాగున్న సంఘ ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలను మెరుగు పరుచుకోవడానికి కల్పిస్తున్న అవకాశాల పట్ల అవగాహన పెంచుకొని గ్రామాలలో మహిళలంతా సద్వినియోగపరుచుకోవాలని కోరారు. స్త్రీనిధి బ్యాంకు ద్వారా ఏ విధమైన ప్రాస సింగ్ చార్జీలు గాని, డాక్యుమెంటేషన్ ఫీజులు గాని, ఇన్స్పెక్షన్ చార్జీలు గాని సంఘ సభ్యులపై భారం పడకుండా కేవలం 92 పైసలు వడ్డీకే సంఘానికి సుమారుగా ఎనిమిది లక్షల రూపాయలు వరకు మంజూరు చేస్తున్న లోన్ లను సద్వినియోగపరుచుకోవాలని సూచించారు. ప్రతీ 10 సంఘాలకు మన డబ్బులు-మన లెక్కలు కార్యక్రమం పై పూర్తిస్థాయి అవగాహన కోసం ప్రభుత్వం ఒక ఈనారిని నియమించారని, 25 సంఘాలు పైబడిన గ్రామ సంఘాల్లో అదనంగా ఇద్దరు లైవ్లీవుడ్ సీఆర్పీలను కూడా గుర్తించినట్లు వివరించారు. శిక్షణ ద్వారా నేర్చుకున్న విషయాలపై పూర్తిస్థాయి అవగాహన పెంచుకొని గ్రామాలలో ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా పనిచేస్తూ, సంఘ సభ్యులందరికీ అన్ని ప్రభుత్వ పథకాలపై కూడా అవగాహన కల్పించాలని వివరించారు. కార్యక్రమంలో లీగల్ కోఆర్డినేటర్ తారకమోహన్, మండల సమాఖ్య ప్రతినిధులు రమణమ్మ, శారదతో పాటు అకౌంటెంట్ లు కళ్యాణి, కృష్ణకుమారి, క్లస్టర్ కోఆర్డినేటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్ రాజారావు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

## శ్రీకాకుళం

## 'భూకైలాస్' నాటకం.. భక్తి పారవశ్యం

**శ్రీకాకుళం, జనవరి 20 (వార్త):** రథసప్తమి వేడుకల వేళ సిక్కోలులో పౌరాణిక నాటక వైభవం వెల్లివిరిసింది. స్థానిక అంబేద్కర్ ఆడిటోరియంలో మంగళవారం రాత్రి సురభి (శ్రీ వినాయక నాట్య మండలి) కళాకారులు ప్రదర్శించిన 'భూకైలాస్' నాటకం ప్రేక్షకులను భక్తి పారవశ్యంలో ముంచెత్తింది. కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఆశీస్సులతో నిర్వహిస్తున్న ఈ ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు ప్రదర్శన అట్టహాసంగా సాగింది. రావణాసురుడు పరమశివుడిని మెప్పించి ఆత్మలింగాన్ని సాధించడం, మధ్యలో నారదుడి చతురత, గణపతి లీలావిశేషాలతో సాగిన ఈ నాటకం ఆద్యంతం రక్తికట్టింది. ముఖ్యంగా సురభి నాటకాలకే ప్రత్యేకమైన 'ట్రిక్ సీన్స్' ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. వేదికపై అగ్నిపర్వతం బద్ధలవ్వడం, గంగమ్మ అవతరించడం, రావణుడు కైలాసాన్ని ఎత్తే ఘట్టాలు కళ్ళకు కట్టినట్లు ఉండటంతో ఆడిటోరియం చప్పట్లతో మారుమోగింది. నాటకం ముగిసిన అనంతరం కళాకారులను ఘనంగా సన్మానించారు. బుధవారం శ్రీరామరాజ్యం నాటకం ప్రదర్శించనున్నారు.



## ఉపాధ్యాయుడిగా.. కలెక్టర్

*** బలగ పాఠశాలలో విద్యార్థులకు గణితంలో మెళకువలు నేర్పిన కలెక్టర్ * వారితో కలిసి సహపంక్తి భోజనం * విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపిన కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

**శ్రీకాకుళం, జనవరి 20 (వార్త):** జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్.. ఉపాధ్యాయుడిగా కొత్త అవతారం ఎత్తారు. విద్యార్థులకు గణితంపై పలు మెళకువలు నేర్పించారు. విద్యార్థులకు ప్రశ్నలు వేస్తూనే.. వారు అడిగిన సందేహాను నివృత్తి చేశారు. మంగళవారం బలగలోని మున్సిపల్ ఉన్నత పాఠశాలను సందర్శించిన ఆయన, పదో తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో ముచ్చటించారు. ముఖ్యంగా 'రైజింగ్ స్టార్స్', 'స్కై స్టార్స్' గ్రూపులకు చెందిన విద్యార్థులతో సుమారు గంటకు పైగా ఇంటరాక్ట్ అయ్యారు. 'భవిష్యత్తులో మీరు ఏమవ్వాలనుకుంటున్నారు?' అని కలెక్టర్ ప్రశ్నించగా, విద్యార్థుల నుంచి ఉత్సాహభరిత సమాధానాలు వచ్చాయి. ఈ సందర్భంగా ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్ తో పాటు వృత్తి విద్యా కోర్సులపై ఆయన దిశానిర్దేశం చేశారు. "మీరు కలెక్టర్ ఎలా అయ్యారు?" అని ఓ విద్యార్థి అడగగా.. తన బాల్యం, ఐఐటీ గౌహతిలో చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు. "తొలుత ఐపీఎస్‌కు ఎంపికైనా, పట్టు వదలకుండా శ్రమించి ఐఏఎస్ సాధించాను. నాకు ఇష్టమైన గణితం, ఫిజిక్స్ సబ్జెక్టులే నా విజయానికి తోడ్పడ్డాయి' అని వివరించి విద్యార్థుల్లో స్ఫూర్తి నింపారు. మధ్యాహ్న సమయం కావడంతో కలెక్టర్ విద్యార్థులతో కలిసే కూర్చుని 'డొక్కా సీతమ్మ' మధ్యాహ్న భోజనాన్ని ఆరగించారు. భోజనం రుచిగా ఉందా? మెనూ ప్రకారం వడ్డిస్తున్నారా? అని విద్యార్థులను ఆరా తీశారు. పాఠశాల ప్రాంగణం పరిశుభ్రంగా, చదువుకోవడానికి అనువైన వాతావరణంతో ఉండటంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేస్తూ పాఠశాల సిబ్బందిని అభినందించారు.

### త్వరలో ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల హాల్‌టికెట్లు విడుదల

**శ్రీకాకుళం, జనవరి 20 (వార్త):** జిల్లాలో ఫిబ్రవరి 1 నుండి 10వ తేదీ వరకు జరగనున్న ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం సైన్స్ విద్యార్థుల జనరల్ ప్రాక్టికల్ పరీక్షల హాల్‌టికెట్లు త్వరలోనే విడుదల కానున్నట్లు ఇంటర్మీడియట్ విద్య, ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి ఆర్.సురేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు తమ హాల్‌టికెట్లను 'మనమిత్ర' వాట్సాప్ యాప్ ద్వారా సులభంగా పొందవచ్చని పేర్కొన్నారు. ఇందుకోసం విద్యార్థులు 9552300009 అనే నంబర్?కు మెసేజ్ చేసి తమ వివరాలను నమోదు చేయడం ద్వారా హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించారు. ఈ సౌకర్యాన్ని విద్యార్థులందరూ వినియోగించుకోవాలని కోరారు.

### గర్భిణికి అరుదైన రక్తం అందజేత

**శ్రీకాకుళం, జనవరి 20 (వార్త):** స్థానిక ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ప్రసూతి కోసం చేరిన ఎం. శ్రీదేవి అనే మహిళకు అత్యవసరంగా అరుదైన 'ఏ నెగెటివ్' రక్తం అవసరమైంది. సమాచారం అందుకున్న రెడ్‌క్రాస్ చైర్మన్ పి. జగన్మోహన్ రావు సూచనలతో ధర్మవరం గ్రామానికి చెందిన జి.పోతయ్య వెంటనే స్పందించి రక్తదానం చేశారు. సకాలంలో రక్తం అందించి గర్భిణికి ప్రాణదాతగా నిలిచిన పోతయ్యను జగన్మోహన్ రావు అభినందించి, ప్రశంసాపత్రం, బంగారు పతకంతో ఘనంగా సత్కరించారు. క్లిష్ట సమయంలో స్పందించిన పోతయ్య స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారు. జిల్లాలో రక్తం నిల్వలు అడుగంటి పోతున్నాయని యువత స్వచ్ఛందంగా రక్తదానం కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ప్రతినిధులు ఏ.నర్సింగరావు, ఉమా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

### సేవల్లో వేగం పెంచాలి

**శ్రీకాకుళం, జనవరి 20 (వార్త):** ప్రజలకు అందించే సేవలలో జవాబుదారీతనం ఉండాలని, నిర్దేశించుకున్న లక్ష్యాలను గడువులోగా పూర్తి చేసి జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయం నుంచి జిల్లాలోని అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ప్రాధాన్యత రంగాల్లో పురోగతిని సమీక్షిస్తూ, క్షేత్రస్థాయిలో పనులు వేగవంతం కావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా రెవెన్యూ అంశాలపై ఆయన గట్టిగా స్పందిస్తూ, పట్టాదారు పాస్ పుస్తకాలు, అడంగల్, వన్-బి వంటి సేవల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం జరగకూడదని ఆదేశించారు. రెవెన్యూ క్లినిక్‌ల నిర్వహణ, భూ రికార్డుల డిజిటలైజేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. భూ సంబంధిత ఫిర్యాదులను మండలాల వారీగా సమీక్షించిన ఆయన, వచ్చే సమావేశం నాటికి పెండింగ్ దరఖాస్తులన్నీ పరిష్కారం కావాలని, జీరో ఎక్స్టెంట్ ఖాతాల సమస్యలను పరిష్కరించడంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగంగా సాగుతోందని కలెక్టర్ వెల్లడించారు. రైతులకు ఎక్కడా ఇబ్బంది కలగకుండా చూడాలని, సకాలంలో చెల్లింపులు జరిగేలా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. విజనరీ యూనిట్లలో బయోమెట్రిక్ హాజరు 100 శాతం ఉండాలని, పౌర సేవల్లో ఈ-కేవైసీ పెండింగ్?లు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. 'వాట్సాప్ మిత్ర' ద్వారా అందుతున్న సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ప్రతి మండలంలో ఒక 'మోడల్ విలేజ్' ఎంపిక చేసి ఆదర్శంగా తీర్చిదిద్దాలని, అలాగే సీజనల్ వ్యాధుల నివారణకు ఆసుపత్రుల్లో మందుల నిల్వలు సిద్ధంగా ఉంచాలని, క్లోరినేషన్ ప్రక్రియను పక్కాగా అమలు చేయాలని పేర్కొన్నారు. విధుల్లో అలసత్వం వహించే వారిని సహించేది లేదని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, అసిస్టెంట్ కలెక్టర్ దొనక పృథ్వీరాజ్ కుమార్, ఆర్డీవోలు, అధికారులు పాల్గొన్నారు.

### కేసులు సత్వరం పరిష్కరించాలి

**శ్రీకాకుళం, జనవరి 20 (వార్త):** జిల్లాలో విచారణ ఎదుర్కొంటున్న ముద్దాయిల కేసులను సత్వరమే పరిష్కరించి, అర్హులైన వారికి న్యాయపరమైన విముక్తి కల్పించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జునైద్ అహ్మద్ మౌలానా అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక జిల్లా కోర్టు ఆవరణలో పోలీసు, రెవెన్యూ, న్యాయాధికారులతో కలిసి 'అండర్ ట్రయల్ రివ్యూ కమిటీ' సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ.. కోర్టుల ద్వారా బెయిల్ మంజూరైనప్పటికీ, పూచీకత్తులు సమర్పించలేక లేదా ఇతర సాంకేతిక కారణాల వల్ల జైలులోనే ఉండిపోయిన ముద్దాయిల వివరాలను నిశితంగా పరిశీలించాలని సూచించారు. ముఖ్యంగా అనారోగ్యంతో బాధపడుతున్న వారు, మహిళలు, దీర్ఘకాలంగా జైలులో మగ్గుతున్న అండర్ ట్రయల్ ముద్దాయిలకు ప్రాధాన్యతనిస్తూ, వారిని త్వరితగతిన బెయిల్ పై విడుదల చేసేందుకు ఈ యూటీఆర్‌సీ వేదిక ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఇందుకు సంబంధించి పోలీసు అధికారులు, ప్రాసిక్యూషన్ విభాగం, న్యాయవాదులు సమన్వయంతో పని చేయాలన్నారు. జిల్లాలో క్రైమ్ రేటును తగ్గించడంపై పోలీసు యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన కోరారు. దర్యాప్తు ప్రక్రియను వేగవంతం చేసి, బాధితులకు సకాలంలో న్యాయం అందేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కె.వి. రమణ, డీఆర్వో ఎం.లావణ్య, ఒకటవ అదనపు జిల్లా జడ్జి పి.భాస్కరరావు, మూడవ అదనపు జిల్లా జడ్జి సిహెచ్ వివేక్ ఆనంద్ శ్రీనివాస్, నాల్గవ అదనపు జిల్లా జడ్జి ఎస్.ఎం.ఫణి కుమార్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.హరిబాబు, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఎం. శ్రీధర్, ఎస్డీపీఓ వి. వెంకటప్పరావు, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ కె. అచ్చెన్నాయుడు, చీఫ్ ఆఫీసర్, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ఆదిత్యుని దర్శనం.. ఇక సులభతరం!

*** సూర్య క్షేత్రంలో రథసప్తమి సందడి**
*** ఏర్పాట్లు పూర్తి చేస్తున్న యంత్రాంగం**
*** సామాన్య భక్తులకు పెద్దపీట**





**అరసవల్లి, జనవరి 20 (వార్త):** భానుడి జన్మదినోత్సవమైన రథసప్తమి వేడుకలకు అరసవల్లి క్షేత్రం ముస్తాబవుతోంది. లక్షలాదిగా తరలివచ్చే భక్తులకు స్వామివారి దర్శనం క్యూలైన్లలో భారంగా మారకుండా, ఈసారి జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ నేతృత్వంలో జిల్లా యంత్రాంగం ఒక అద్భుతమైన వ్యూహ రచన చేసింది. మ్యాప్ మొదలుకొని క్షేత్రస్థాయి వసతుల వరకు ప్రతి అడుగులోనూ భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.

### ఆరు వరుసల వ్యూహం.. అరగంటలో దర్శనం!

రద్దీని క్రమబద్ధీకరించేందుకు మొత్తం ఆరు సెక్టార్లుగా ఆలయ పరిసరాలను విభజించారు. గతంలో గంటల తరబడి వేచి చూసే పరిస్థితిని మార్చుతూ, గుడి లోపలి వరకు ఆరు వరుసల క్యూలైన్లను నిర్మించారు. సెక్టార్ల వారీగా విభజన చేశారు. సెక్టార్ 1 కింద మామిడి తోట జంక్షన్ నుండి అసిరితల్లి ఆలయం మీదుగా వెళ్లే మార్గం. ఇక్కడ రూ. 100, ఉచిత క్యూ లైన్లు ఉంటాయి. సెక్టార్ 2 కింద ఇంద్ర పుష్కరిణి ప్రాంతం. ఇక్కడ ఉచిత దర్శనం, రూ. 100 భక్తుల కోసం వెయిటింగ్ కంపార్ట్‌మెంట్లు ఉన్నాయి. సెక్టార్ 3, 3ఏ కింద బొంపడ వీధి నుండి వైకుంఠ ద్వారం (ఉత్తర ద్వారం) వరకు ఉండే వి.ఐ.పి ఎంట్రీ మార్గం. దీన్నే ఈసారి కొత్తగా ప్రతిపాదించారు. ఫలితంగా ప్రజా ప్రతినిధులకు, సామాన్యులకు ఎలాంటి ఇబ్బంది ఉండబోదు. వీఐపీలు దర్శనం అనంతరం గుడి వెనకనుంచి తిరిగి అదే ద్వారం గుండా బయటికి వస్తారు. సెక్టార్ 4 కింద ప్రధాన ఆలయ లోపలి భాగం. అన్ని లైన్లు వేరువేరుగా ఇక్కడే కలుస్తాయి. ఇక్కడ భక్తులు వేరువేరుగా, సులువుగా దర్శించుకునేలా వేదికలను ఎత్తుల వారీగా సిద్ధం చేశారు. ఆరు వరుసల్లో వేరువేరుగా సులువుగా దర్శనం కల్పించేందుకు అడుగు, రెండు, మూడు అడుగులు చొప్పున ఏర్పాట్లు ఉన్నాయి. సెక్టార్ 5 కింద బ్రాహ్మణ వీధి. ఆలయ దర్శనం తర్వాత భక్తులు బయటకు వెళ్లే మార్గం. అక్కడే ప్రసాద కౌంటర్లు, చెప్పుల స్టాండ్లు కూడా సిద్ధంగా ఉన్నాయి. సెక్టార్ 6 కింద మిల్ జంక్షన్ నుండి అసిరితల్లి ఆలయం వరకు ఉండే ప్రధాన రహదారి (శ్రీకాకుళం నుండి కళింగపట్నం రోడ్డు). గతంలో ఒక దాత (డోనార్) పాస్‌తో నలుగురిని అనుమతించే పద్ధతిని తీసేసి, ప్రతి ఒక్కరికీ వ్యక్తిగత పాస్ ఇవ్వడం ద్వారా పారదర్శకత పెంచారు.

### అడుగడుగునా కొబ్బరి చలువ..

క్యూలైన్లలో గంటల తరబడి నిలబడే భక్తులు ఎండకు ఇబ్బంది పడకుండా భారీ ఎత్తున కొబ్బరి చలువ పందిళ్లను ఏర్పాటు చేశారు. వీటి కింద నిరంతరాయంగా మంచినీరు అందించేలా స్టీల్ సర్వీస్ లైన్లను, స్టీల్ గ్లాస్ లను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా, ఈసారి ఉచితంగా లక్షకు పైగా లడ్డూ ప్రసాదాలను పంపిణీ చేసేందుకు యంత్రాంగం సిద్ధమైంది.

### టెక్నాలజీతో భద్రతా వలయం..

ఆలయ పరిసరాల్లో చిన్న అపశ్రుతి కూడా చోటు చేసుకోకుండా 257 సీసీ కెమెరాల నిఘా ఏర్పాటు చేశారు. వీటిని పర్యవేక్షించేందుకు ఆలయం పక్కనే ప్రత్యేక పోలీస్ కంట్రోల్ రూమ్ సిద్ధమైంది. నగరం వెలుపల నుంచే భక్తుల ప్రవాహాన్ని ట్రాక్ చేసేలా ట్రాఫిక్ కంట్రోల్ యూనిట్లను ఏర్పాటు చేశారు. అలాగే సెక్టార్ 1, 2, 5 ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు, పబ్లిక్ టాయిలెట్లు అందుబాటులో ఉంచారు.

### వివిపిల కోసం సరికొత్త రూట్..

వాహనాల రద్దీని నివారించేందుకు కలెక్టర్ ఒక కీలక నిర్ణయం తీసుకున్నారు. గతంలో వి.ఐ.పి వాహనాలు సింహద్వారం వరకు వెళ్లి తిరిగి అదే దారిలో వెనక్కి వచ్చేవి. ఈసారి వాటిని అసిరితల్లి ఆలయం ఎదురుగా ఉన్న రోడ్డు మీదుగా లక్ష్మీ నగర్ మీదుగా జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం రోడ్డులోకి బయటకు పంపేలా ఏర్పాట్లు చేశారు. సాధారణ ప్రజల వాహనాల కోసం 80 ఫీట్ల రోడ్డు (సెక్టార్ 9) వద్ద విశాలమైన పార్కింగ్ కల్పించారు. దర్శనం ముగిసిన తర్వాత ప్రతి భక్తుడు బ్రాహ్మణ వీధి (సెక్టార్ 5) గుండా బయటకు రావాలి.

### సామాన్య భక్తులకు పెద్దపీట..

ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ.. "రథసప్తమి రోజున సుమారు 2 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నాం. మా ప్రధాన లక్ష్యం సామాన్య భక్తులకు పెద్దపీట వేయడమే. గుడి లోపలి వరకు ఆరు క్యూలైన్ల వరుసలను ఏర్పాటు చేయడం ద్వారా అరగంటలోనే దర్శనం పూర్తయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేశాం. భక్తులెవరూ తొందరపడకుండా, యంత్రాంగానికి సహకరించి ప్రశాంతంగా స్వామివారిని దర్శించుకోవాలని" ఆకాంక్షించారు.

### పట్టువస్త్రాలు సమర్పించనున్న మంత్రి అచ్చెన్న

అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయంలో రథసప్తమి వేడుకలను రాష్ట్ర పండగగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తోంది. ఈ వేడుకల్లో భాగంగా ఈ నెల 24న శనివారం అర్ధరాత్రి స్వామివారికి ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించే బాధ్యతను రాష్ట్ర వ్యవసాయ, సహకార, పశుసంవర్ధక, మార్కెటింగ్, పాడి పరిశ్రమాభివృద్ధి మరియు మత్స్యశాఖల మంత్రి కింజరాపు

## సామాన్య భక్తుల దర్శనమే ప్రాధాన్యత

*** జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి**

**శ్రీకాకుళం క్రైం, జనవరి 20 (వార్త):** అరసవిల్లి సూర్యనారాయణ స్వామి రథసప్తమి వేడుకల నేపథ్యంలో క్యూ లైన్ల నిర్వహణ, వాహనాల పార్కింగ్ ప్రదేశాలు, ట్రాఫిక్ మళ్లింపు, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలపై మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి మీడియాకు వెల్లడించారు. గత సంవత్సరం సుమారు 1,10,000 మంది భక్తులు దర్శనం చేసుకోగా, ఈ సంవత్సరం రథసప్తమి ఆదివారం పండుగ రోజున రావడం, ఇటీవల జరిగిన పండుగల సమయంలో హాజరైన భక్తుల అధిక రద్దీ నేపథ్యంలో ఈసారి భక్తుల సంఖ్య సుమారు 1,50,000 వరకు చేరుకునే అవకాశం ఉందని తెలిపారు. అందుకు అనుగుణంగా భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలను జిల్లా పోలీసు శాఖ సమన్వయంతో ముందస్తుగా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. నరసన్నపేట, టెక్కలి, పలాస వైపు నుంచి వచ్చే ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాలు అంపోలు జంక్షన్ మీదుగా వాడాడ జంక్షన్‌కు చేరుకోవాలని సూచించారు. గార మెయిన్ రోడ్డుపై వాహనాల పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. టౌన్ వైపు నుంచి వచ్చే వాహనాలకు మిల్ జంక్షన్, మునలయ్య కాలనీ ప్రాంతంలో కేటాయించిన పార్కింగ్ స్థలం అందుబాటులో ఉంటుందని తెలిపారు. వాహనాల అధిక రద్దీ దృష్ట్యా కాజీపేట మీదుగా వచ్చే వాహనాలకు వెలమ వీధి వద్ద ఉన్న మున్సిపల్ హైస్కూల్ గ్రౌండ్‌లో అదనపు పార్కింగ్ స్థలం కేటాయించబడిందన్నారు. ఆయా ప్రాంతాల నుంచి ఆలయానికి ఉచిత దర్శనం/రూ.100 దర్శనం క్యూలైన్ దూరం సుమారు 500 మీటర్లు మాత్రమే ఉంటుందని వివరించారు. అదనంగా ఉమెన్స్ కాలేజ్ - 80 అడుగుల రహదారి మార్గంలో కూడా అదనపు పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా మిల్ జంక్షన్ నుండి ఒప్పంగి జంక్షన్ వరకు అత్యవసర సేవల వాహనాలు (అంబులెన్స్‌లు, మెడికల్ సేవలు, ఆహార సరఫరా, ప్రజాసేవ వాహనాలు) మాత్రమే అనుమతించబడతాయని, ఇతర వాహనాలకు అనుమతి ఉండదని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. భక్తుల సౌకర్యార్థం ఈ సంవత్సరం రూ.500 దర్శనం, డోనర్ క్యూ లైన్‌లను వేర్వేరుగా విస్తరించడంతో పాటు ఆన్‌లైన్ టికెట్ సౌకర్యం కూడ కల్పించబడిందన్నారు. డోనర్ పాస్‌పై గరిష్టంగా నాలుగు పాస్‌లు అనుమతించబడతాయని, వారికి ప్రత్యేకంగా కేటాయించిన సమయ స్లాట్ ప్రకారం భక్తులు సకాలంలో హాజరై దర్శనం చేసుకోవాలని కోరారు. దర్శనానంతరం భక్తులు తిరిగి వెళ్లే మార్గంలో ప్రసాద విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేయబడతాయని తెలిపారు. క్యూలైన్‌లలో భక్తుల రద్దీని నియంత్రించేందుకు ప్రత్యేక క్రౌడ్ హోల్డింగ్ ఏరియాలను కూడా ఈ సంవత్సరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రత్యేక పాస్ కలిగిన వారు, ఆన్‌లైన్ టికెట్లు కలిగిన భక్తులు తమ టికెట్ల, పాస్‌ను చూపించి క్యూఆర్ స్కానింగ్ అనంతరం నిర్దేశించిన మార్గాల ద్వారా ప్రవేశించి ఎటువంటి ఆటంకం లేకుండా దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేయబడ్డాయని పేర్కొన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా క్యూ లైన్ల వెంట త్రాగునీరు, ప్రాథమిక వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచబడతాయని తెలిపారు. సామాన్య భక్తులకు ప్రాధాన్యతనిచ్చే విధంగా గర్భగుడిలో నాలుగు వరుసల క్యూ లైన్‌ల నిర్వహణ చేపట్టడం ద్వారా భక్తులు తక్కువ సమయంలో దర్శనం చేసుకునే అవకాశం కల్పించబడుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. గత సంవత్సరం భక్తులకు ఎదురైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మామిడి తోట,అసిరితల్లి జంక్షన్,వెలమ వీధి వద్ద పాదరక్షల కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీవీఐపీలకు మెయిన్ ఆర్చ్ ద్వారా ప్రవేశం కల్పించి, వైకుంఠ ద్వారం ద్వారా దర్శనం నిర్వహించి, దర్శనానంతరం గర్భగుడి వెనుక వైపు నుండే బయటకు పంపే విధంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ ఏడాది సాంస్కృతిక కార్యక్రమాలు కేఆర్ స్టేడియంలో నిర్వహించబడుతున్నాయని, వాటికి హాజరయ్యే భక్తుల వాహనాల పార్కింగ్‌ను ఆర్ట్స్ కాలేజ్ మైదానంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రధాన సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్న ప్రాంతాలలో గ్యాలరీలు, బారికేడ్లు ఏర్పాటు చేసి పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హెలికాప్టర్ రైడ్, హాట్ ఎయిర్ బెలూన్ ప్రాంతాలలో కూడా ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాలను స్పష్టంగా విడగొట్టినట్లు పేర్కొన్నారు. రథసప్తమి వేడుకలను ప్రశాంతంగా, సురక్షితంగా, విజయవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాలు, కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా నిరంతర పర్యవేక్షణ చేపట్టినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. సాధారణ భక్తులు సగటున అరగంటలోపు దర్శనం చేసుకునే విధంగా సమర్థవంతమైన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. భక్తులందరూ పోలీసు శాఖ సూచించిన ట్రాఫిక్ మళ్లింపు మార్గాలను, భద్రతా నియమాలను పాటిస్తూ పోలీసు శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.



## అరసవిల్లి రథసప్తమికి రూ.2 కోట్లు మంజూరు

*** మంత్రి నారాయణను కలిసిన ఎమ్మెల్యే గొండు శంకర్ * మున్సిపాలిటీ అభివృద్ధి, ఎన్నికలపై కీలక చర్చ * డివిజన్ల సంఖ్య 60కి పెరిగే అవకాశం**

**శ్రీకాకుళం, జనవరి 20(వార్త):** నగర సమగ్రాభివృద్ధే ధ్యేయంగా ఎమ్మెల్యే గొండు శంకర్ సోమవారం రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణతో భేటీ అయ్యారు. అమరావతిలో జరిగిన ఈ మర్యాదపూర్వక సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని పలు అభివృద్ధి పనులు, రాబోయే మున్సిపల్ ఎన్నికల సన్నద్ధతపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అరసవిల్లి సూర్యనారాయణ స్వామివారి సన్నిధిలో అంగరంగ వైభవంగా జరగనున్న రథసప్తమి వేడుకలకు విచ్చేయాల్సిందిగా మంత్రి నారాయణను ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించారు. రథసప్తమిని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్న నేపథ్యంలో, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేసేందుకు మంత్రి తక్షణమే రూ. 2 కోట్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. శ్రీకాకుళం నగరపాలక సంస్థ పరిధిలో మౌలిక సదుపాయాల కల్పన, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేయడంపై ఇరువురు నేతలు చర్చించారు. ముఖ్యంగా రాబోయే మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా, నగర పరిధిలోని డివిజన్ల సంఖ్యను 60కి పెంచే అవకాశం ఉందని ఈ సందర్భంగా చర్చకు వచ్చినట్లు సమాచారం. నియోజకవర్గ అభివృద్ధికి, రథసప్తమి నిధుల మంజూరుకు సహకరించిన కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడులకు ఎమ్మెల్యే గొండు శంకర్ ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో శ్రీకాకుళం నగరాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



## గగన విహారం..

*** ఒకపక్క హెలీకాప్టర్ రైడ్.. మరో పక్క హాట్ ఎయిర్ బెలూన్ సందడి**

**శ్రీకాకుళం, జనవరి 20 (వార్త):** సిక్కోలు రథసప్తమి ఉత్సవాలను పురస్కరించుకుని జిల్లా యంత్రాంగం పర్యాటకుల కోసం సరికొత్త వినోదాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. నగరంలోని 80 అడుగుల రోడ్డు వేదికగా 'హాట్ ఎయిర్ బెలూన్' ప్రయాణాన్ని ప్రారంభించారు. అరకు చెందిన మెగా ఈగల్ ఫ్లై సంస్థ ఆధ్వర్యంలో ఈ విహార కార్యక్రమం నిర్వహిస్తున్నారు. రెండు హాట్ ఎయిర్ బెలూన్‌లో ఎనిమిది మంది విహరించేలా ఏర్పాట్లు చేశారు. దీనికి సంబంధించి ఒక్కొక్కరికి టికెట్ ధరగా రూ.999లు నిర్ణయించారు. ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు, అలాగే సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఈ బెలూన్ విహారం అందుబాటులో ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. పర్యాటకుల భద్రత దృష్ట్యా అక్కడ అన్ని రకాల జాగ్రత్తలు తీసుకున్నారు. అగ్నిమాపక సిబ్బంది, అంబులెన్స్ సౌకర్యాలను సిద్ధంగా ఉంచారు. భూమి నుంచి 200 అడుగుల ఎత్తున ఆకాశం నుంచి అరసవల్లి ఆలయ శోభను, నగర అందాలను వీక్షించేందుకు నగరవాసులు, భక్తులు ఆసక్తి చూపుతున్నారు. అలాగే డచ్ బంగ్లా వద్ద ఏర్పాటు చేసిన హెలీకాప్టర్ రైడ్‌కు సైతం జిల్లావాసులు ఉత్సుకత చూపిస్తున్నారు. హెలీకాప్టర్ ఎక్కేందుకు బారులు దీరుతున్నారు.




# రథసప్తమి వేడుకలకు దాతల చేయూత



**శ్రీకాకుళం, జనవరి 20 (వార్త):** అరసవల్లి రథసప్తమి వేడుకల నిర్వహణకు జిల్లాలోని వివిధ వర్గాల నుంచి భారీగా సహాయ సహకారాలు లభిస్తున్నాయి. మంగళవారం శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, నియోజకవర్గ ఎమ్మెల్యే గొండు శంకర్, ఎస్పీ కె.వి. మహేశ్వర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌లను టౌన్ గోల్డ్ మర్చంట్ అసోసియేషన్, క్రెడాయి అసోసియేషన్, ప్రముఖ వైద్యులు డాక్టర్ దానేటి శ్రీధర్, వరం చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు అందవరపు ప్రసాద్, సంతోష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉత్సవాల విజయవంతానికి తమ వంతు సామాజిక బాధ్యతగా విరాళాల చెక్కులను అందజేయగా, దాతల ఉదారతను కలెక్టర్, ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. అరసవల్లి రథసప్తమి వేడుకలను దిగ్విజయం చేసేందుకు వివిధ రంగాల ప్రముఖులు స్వచ్ఛందంగా ముందుకు రావడం శుభపరిణామమని, ఆధ్యాత్మికతతో పాటు సామాజిక బాధ్యతను చాటుకుంటున్న సంస్థల కృషి అభినందనీయమని కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్, బ్యాంక్ ఆఫ్ బరోడా, శ్రీకాకుళం గైనకాలజిస్ట్ సొసైటీ ప్రతినిధులు జాయింట్ కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. రథసప్తమి ఉత్సవాల నిర్వహణ కోసం తమ వంతు సహాయంగా లక్ష రూపాయల విరాళాన్ని చెక్కు రూపంలో ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ.. భాస్కరుడి జన్మదినోత్సవ వేడుకలు జిల్లాకు గర్వకారణమని, ఈ ఉత్సవాల్లో భాగస్వాములు కావడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ అవినాష్ పండా, ధనుంజయ్, శ్రీకాకుళం గైనకాలజిస్ట్ సొసైటీ వైద్యులు డాక్టర్ అరవింద్, డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ రేవతి, డాక్టర్ హరిత, జిల్లా ఆసుపత్రుల సేవల సమన్వయకర్త డాక్టర్ కల్యాణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546